మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :279 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 10-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

# సీన్‌లోకి రాములమ్మ









తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల పేర్లను ఏఐసీసీ ఖరారు చేసింది. అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఏఐసీసీ ప్రకటించింది. ముఖ్యంగా విజయశాంతి పేరును ఖరారు చేయడం ఆసక్తికరంగా మారింది. విజయశాంతి పేరు పరిగణనలో ఉన్నట్టు ఇప్పటివరకు వార్తలు కూడా రాలేదు. ఊహించని పేరు తెర పైకి రావడంతో చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. సోమవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అలాగే ఒక సీటును సీపీఐకి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం నిర్ణయించుకుంది.

# మహిళలు ఒక హత్య చేస్తే శిక్ష ఉండకూడదు!

## రాష్ట్రపతికి ఎన్సీపీ(ఎస్పీ) మహిళా నేత సంచలన లేఖ



భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎన్సీపీ(ఎస్పీ) మహిళా విభాగం అధ్యక్షురాలు రోహిణి ఖడ్సే ఒక సంచలన లేఖ రాశారు. మహిళలు ఒక హత్య చేయాలని అనుకుంటున్నారని, అలా హత్య చేసిన మహిళలకు శిక్ష పడకుండా ఆదేశాలు జారీ చేయాలని ఆమె లేఖలో పేర్కొన్నారు. అయితే ఆమె హత్య చేస్తానని చెప్పింది మనిషి కాదు. మనిషిలో ఉన్న చెడు ఆలోచనలని. అణచివేత మనస్తత్వం, అత్యాచారం చేయాలనే ఆలోచనను, అస్తవ్యస్తంగా ఉన్న శాంతిభద్రతాలను మహిళలు హత్య చేయాలనుకుంటున్నారని, వారికి శిక్ష పడకుండా చూడాలంటూ ఆమె లేఖలో పేర్కొన్నారు. ఇటీవలె ముంబైలో ఓ 12 ఏళ్ల బాలికపై జరిగిన సామూహిక అత్యాచారాన్ని ఖండిస్తూ రోహిణి ఈ లేఖ రాశారు. మహారాష్ట్రలో శాంతి భద్రతలు అస్తవ్యస్తంగా మారాయని, మహిళలపై రోజు రోజుకు అఘాయిత్యాలు

2లో

# 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈనెల 12 న ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధ్యక్షుడు , ప్రధాన ప్రతిపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. బడ్జెట్ సమావేశాలకు హాజరుకావాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపధ్యంలో బీఆర్ఎస్ శాసనసభ పక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో మంగళవారం మధ్యాహ్నం 1గంటకు సమావేశం జరగనుంది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు ఆయన దిశా నిర్దేశం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినంత సమయం ఇచ్చామని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్‌ను ఎండగడుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.కాగా 12వ తేదీ నుంచి 27వ తేదీవరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నట్లు సమాచారం. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకాగానే గవర్నర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మరుసటి రోజు (గురువారం) రెండు సభల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలుపుతారు. అయితే బడ్జెట్ ఏ రోజు ప్రవేశ పెడుతారు.. పద్దులపై ఎన్ని రోజులు చర్చిస్తారు అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కాగా బడ్జెట్ సమావేశాల వేళ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారని తెలియవచ్చింది. ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం నిర్వహించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు తాజాగా ఎమ్మెల్సీకి సంబంధించి అభ్యర్థి ఎంపిక, ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం,

2లో



# ఎస్సీ వర్గీకరణ జరిగేదాకా ఉద్యోగ పరీక్షల ఫలితాలు ఆపండి: మందకృష్ణ



హైదరాబాద్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు అన్ని ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని సీఎం రేవంత్ రెడ్డికి.. మంద కృష్ణమాదిగ శనివారం లేఖ రాశారు. దేశంలో అందరికంటే ముందుగా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని, అదే సమయంలో గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలోనూ వర్గీకరణ ప్రకారం నియామకాలు చేపడతామని అసెంబ్లీలో సీఎం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెబుతూ.. మరోవైపు గ్రూప్-1,2, 3 పరీక్షల ఫలితాలను వెల్లడిస్తామని ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.

# రేవంత్ పాలనలో మహిళలకు వేదనే..



హైదరాబాద్, మార్చి మహిళలను కోటీశ్వరులను చేస్తామని కోతలు కోసిన రేవంత్ రెడ్డి పాలనలో వారికి మిగిలింది వేదనే అని, కనీసం లక్షాధికారులుగా కూడా చేయని చేతగాని సర్కారు ఇదంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఏడాదిన్నర పాలన లో మహిళలకు ఏం చేశారని వేడుకలు నిర్వహిస్తున్నారంటూ సీఎంను శనివారం ఓ ప్రకటనలో నిలదీశారు. 'ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలిస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. సుమారు రూ.5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయిలే ఇప్పటిదాకా చెల్లించని కాంగ్రెస్ సర్కారు.. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది. మహిళలకు నెలకు రూ.2,500 ఇప్పటికీ ఇవ్వట్లేదు. 18 ఏళ్లు నిండిన యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎందుకివ్వడం లేదు. ఆడబిడ్డ

2లో

# మార్చి 21 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.. హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ లింక్ ఇదే!



హైదరాబాద్, మార్చి 9: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ పరీక్షకు సంబంధించిన పదో తరగతి హాల్ టికెట్లు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వాటిని డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు ఎ కృష్ణా రావు సూచించారు. అలాగే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నుంచి కూడా విద్యార్థులు హాల్ టికెట్లను పొందొచ్చని పేర్కొన్నారు. ఒక వేళ ఏదైనా కారణాలతో పాఠశాలల యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలు రాయవచ్చని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.కాగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 11,544 పాఠశాలలు ఉండగా.. వీటిల్లో దాదాపు 4.97 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. మొత్తం 2,500 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాలలకు సమీపంలోనే పరీక్ష కేంద్రాలుంటాయని, కంగారు పడాల్సిన అవసరం లేదని కృష్ణారావు చెప్పారు. కాగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ ఎంపీ ఓపెన్ ఛాలెంజ్

హైదరాబాద్: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది జీరో అని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ విమర్శించారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎంపీ బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకావాలని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలకు ఫోన్లు చేసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాచారం ఇచ్చారని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తూతూ మంత్రంగా చెప్పారని అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.



# మహిళలు ఒక హత్య చేస్తే శిక్ష ఉండకూడదు! రాష్ట్రపతికి ఎన్సీపీ(ఎస్పీ) మహిళా నేత సంచలన లేఖ

పెరిగిపోతున్నాయని ఆమె విమర్శించారు. మహిళలపై దాడులు చేయాలి, వారిని అణచిపెట్టి ఉంచాలి, వారిపై అత్యాచారం చేయాలనే మనస్తత్వాలను హత్య చేసేందుకు మహిళలకు అవకాశం ఇస్తూ వారికి శిక్ష నుంచి ఇమ్యూనిటీ కల్పించాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కిడ్నాప్, గృహ హింస వంటి నేరాలపై ఆమె గళం విప్పారు. అలాగే మన దేశం మహిళల భద్రతా విషయంలో సురక్షితం కాదని పలు నివేదికలు వెల్లడిస్తున్నట్లు కూడా ఆమె ఉటంకించారు. “అణచివేత మనస్తత్వాన్ని, అత్యాచార ధోరణిని, శాంతిభద్రతల అసమర్థతను మేము చంపాలనుకుంటున్నాం%ొ% ఈ అంశంపై లోతుగా ఆలోచించిన తర్వాత మా డిమాండ్‌కు అంగీకరిస్తారని మేం ఆశిస్తున్నాం” అని రోహిణి ఖడ్సే అన్నారు. అయితే ఈ లేఖపై శివసేన మంత్రి గులాబ్‌రావ్ పాటిల్ స్పందిస్తూ, ఖడ్సే ఎవరిని హత్య చేస్తారో చెప్పాలని అన్నారు. ఎన్సీపీ(ఎస్పీ) నేత, ఎమ్మెల్సీ మనీషా కయాండే మాత్రం రోహిణి ఖడ్సేకు మద్దతు తెలిపారు. కొంతమంది వ్యక్తులలో కొన్ని ధోరణులను చంపడం గురించి ఖడ్సే మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ కయాండే అన్నారు. తాజాగా రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిస్థితులు ఆమెలో ఈ భావన కలిగించి ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

# రేవంత్ పాలనలో మహిళలకు వేదనే..

పెళ్లికి రూ.లక్ష ఆర్థిక సాయంతోపాటు, తులం బంగారం ఏమైంది? ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసిన మోసాలకు రేవంత్ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి’ అని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# వైభవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## ఆధునిక మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో కెవిపిఎస్ గడ్డం యాదగిరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు గ్రామపంచాయతీ కార్యదర్శి మచ్చ సంధ్య మహిళలకు శాలువాతో సన్మానం చేశారు. సందర్భంగా మాట్లాడుతూ మహిళలు పరిపాలనలో తమదైన పాత్రతో ముందుకు పోతున్నారని తెలిపారు. వారు నిరంతరం కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ కూడా ఉద్యోగ బాధ్యతలతో కూడా ముందున్నారని రాబోయే తరాలకు మహిళలు అధికారులు మార్గదర్శులుగా ఉండి వారిని ముందుకు నడిపించాలని రాబోయే తరానికి నేటి మహిళలు ఆదర్శంగా ఉండాలని అన్ని రంగాలలో కూడా ముందుకు వెళ్తున్నారని మహిళలు వెనుకడుగు వేయొద్దని తమ పని చేస్తున్న కార్యాలయాలలో కూడా ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. నేటి మహిళ యువత చాలా చిన్న వయసులోనే ఉద్యోగాలు సాధిస్తున్నారని వారిని అభినందించారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన కెవిపిఎస్ గడ్డం యాదగిరి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారత క్రికెట్ జట్టుకు అభినందనలు

## టీపీసీసీ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి



నమస్తే హైదరాబాద్ : :ఉత్కంఠ భరిత పోరులో జయకేతనం ఎగురవేసి అఖండమైన విజయం సాధించిన భారత్ జట్టుకు టీపీసీసీ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరం తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీను కైవసం చేసుకున్న టీమిండియాకు అభినందనలు అన్నారు. మూడోసారి (2002,2013) తాజాగా 2025 లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీను దేశానికి తీసుకొస్తున్న టీమిండియా సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అన్నారు. ఓటమి ఎరుగని ఆదర్శప్రాయ,అత్యుత్తమ ప్రదర్శన వర్ధమాన క్రికెటర్లకు టీం ఇండియా స్పూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఫైనల్ మ్యాచ్ లో కివీస్ పై భారత జట్టు విజయం దేశం గర్వించదగ్గ విషయమన్నారు. ఇది టీమ్ ఇండియా సమిష్టి పోరాట పటిమ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయాన్ని అందించిన రోహిత్ శర్మకు ప్రత్యేక శుభాకాంక్షలు,ఆటగాళ్లందరికీ అభినందనలు తెలిపారు.

# 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు..

అలాగే బడ్జెట్ సమావేశాలపై కూడా చర్చించారు. ఏప్రిల్ 27న జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మరోవైపు ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై సమావేశంలో చర్చకు వచ్చింది. రెండు స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టేలా కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. అలాగే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను వెనక్కి రప్పించేలా కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు కూడగట్టేలా బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అలాగే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27 నాటికి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెట్టబోతోంది. దీంతో సిల్వర్‌జూబ్లీ పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు.ఇందులో భాగంగానే హైదరాబాద్ లేదా వరంగల్‌లో బహిరంగ సభ నిర్వహించాలని ఆయన ఆలోచిస్తున్నట్లు సమాచారం. అలాగే ఏప్రిల్ 10న బీఆర్ఎస్ ప్రతినిధుల సభ హైదరాబాద్ వేదికగా జరుగుతుందని గతంలో కేటీఆర్ ప్రకటించారు. గత పదేళ్లుగా పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ సంస్థాగతంగా అంత బలంగా లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేయడంతో పాటు అనుబంధ విభాగాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్న కేసీఆర్.. కొత్తగా కమిటీలు వేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ ఎంపీ ఓపెన్ ఛాలెంజ్

పదే పదే ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్తున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. సీఎం, మంత్రులు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ఏ ఏ ప్రాజెక్టులు తెలంగాణకు కావాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలను అడిగారో ఎంపీ బలరాం నాయక్ వివరించారు. తెలంగాణ అభివృద్ధి కోసం నిన్నటి సమావేశానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు రాలేదని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని.. కలిసి డ్రామాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నుంచి ఎవరో ఒక్కరూ నిన్న జరిగిన ఎంపీల సమావేశానికి వస్తారని అనుకున్నామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నేతలకు ప్రజల సమస్యలు పట్టవని అన్నారు. కాంగ్రెస్ మీద కుట్రలు చేయడం తప్ప ఆ రెండు పార్టీల నేతలకు వేరే పని లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు చేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీ బలరాం నాయక్ ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మీద బీజేపీ నేతలు నిందలు వేస్తున్నారని ఎంపీ బలరాం నాయక్ మండిపడ్డారు. ప్రజా భవన్‌లో సమావేశం పెడితే.. అధికారులు కూడా వస్తారని చెప్పారు. ప్రజా భవన్ అందరిదీ ఏ పార్టీ ఎంపీలు అయిన రావచ్చని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కడితే కొత్త అప్పులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని ఆగ్రహించారు. తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటికి కూడా వెళ్లి చర్చిస్తాం.. గతంలో కూడా వెళ్లామని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్‌లో ఇచ్చింది ఎంత.. తెలంగాణకు ఇచ్చింది ఎంత... బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని ఎంపీ బలరాం నాయక్ సవాల్ విసిరారు. తెలంగాణకు కరెంట్ ఇచ్చే సీలేరు ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి కేంద్రానికి కడుతున్న టాక్స్ ఎంత.. కేంద్రం తెలంగాణకు ఇస్తుంది ఎంత అని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



కాజీపేట్ మార్చి 9 నమస్తే హైదరాబాద్
హన్మకొండ జిల్లా లోని ఐశ్వర్య కన్వెన్షన్ హాల్ లో కాజీపేట మండలం లోని దక్షిణ మధ్య రైల్వే తెలుగు మాధ్యమ పాఠశాల కు చెందిన 1998-1999 బ్యాచ్ పదో తరగతి 25 సంవత్సరాల పూర్తి చేసిన సందర్భంగా సిల్వర్ జూబ్లి వేడుకలు నిర్వహించినారు. ఈ అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో తమకు విద్య బోధనలు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులంతా కలిసి జ్ఞాపికలు అందజేసి మరియు శాలువాలతో సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఒక్కొకరు ఉన్నత స్థాయిలో ఉండడం మాకు ఎంతో గర్వకారణంగా ఉంది అన్నారు. విద్య నేర్పిన ఉపాధ్యాలను మర్చిపోకుండా సిల్వర్ జూబ్లి వేడుకలకు ఆహ్వానించి ఎంతో మర్యాదగా మాకు తగిన గౌరవం ఇచ్చిన ప్రతి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మా పై నమ్మకం తో ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాతోటి విద్యార్దులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పూర్వ విద్యార్థులంతా కుటుంబ సమేతంగా పిల్లలతో కలిసి, గత స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరునొకరు ఆలింగనం చేసుకుని, ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పదో తరగతి పూర్తి చేసి 25 సంవత్సరాలు గడవడంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని, విద్యార్థులంతా ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ఇప్పటినుండి వీరి యొక్క స్నేహాబంధం మరింత బలపడతాయని వారు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యయులు టి. కుటుంబ రావు, ఉపాధ్యాయులు వీర్రభద్రయ్య. మాధవరావు, హరగోపాల్, దుర్గప్రసాద్, శరత్‌బాబు,వాసు, వెంకట్ రెడ్డి,వాసుదేవ రెడ్డి,శ్రీనివాస్ ,ప్రసాదరావు, అజయ్ మిశ్రా, తిరుపతి నాయుడు, శ్రీధర్,కేదారేశ్వరి, నిరంజన , మిరియమ్,శోభ బెంద్రే, కమలాకుమారి, ప్రేమలత, అరుణ, కమ్రున్నీసా బేగం. పూర్వ విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారపల్లిలో శ్రీ శ్రీ శ్రీ కట్ట పోచమ్మ ఆలయ గుడి పునర్నిర్మాణ భూమిపూజ

## పూజలో పాల్గొన్న ఈటల రాజేందర్, మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి, కొండల్ రెడ్డి.



పోచారం మార్చ్ 9 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘాట్ కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ పరిధి లోని నారపల్లి లో శ్రీ శ్రీ శ్రీ కట్ట పోచమ్మ గుడి కమిటీ సభ్యులందరి ఆధ్వర్యంలో దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా ఘనంగా గుడికి భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు, కమిటి సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, టిపిసిసి తోటకూర వజ్రేష్ యాదవ్ , మేడ్చల్ బి - బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, పాల్గొన్నారు. గుడి అభివృద్ధి చేయటం చాలా సంతోషంగా ఉంది అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట పోచమ్మ గుడి వ్యవస్థాపకులు: దేశం అంజయ్య గౌడ్ మాజీ సర్పంచ్ కొర్రెముల, అధ్యక్షులు పల్లె బిక్షపతి గౌడ్ , జనరల్ సెక్రెటరీ బి ప్రవీణ్ గౌడ్ , కోశాధికారి దేశం వినయ్ గౌడ్, ఉపాధ్యక్షులు బాలరాజు, యాదగిరి, జాయింట్ సెక్రటరీ రామారావు, కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ చైర్మన్లు, నాయకులు, భక్త మహాశయులు, పురపాలక సంఘం ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# కరకట్టల నిర్మాణానానికి సమాయత్తం...

గోదావరి వరద ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో కరకట్టలు నిర్మించాలనే ప్రతిపాదనలు కార్యరూపం దాల్చే సమ యం ఆసన్నమైంది. కరకట్టల నిర్మాణానికి అవసర మైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీ స మావేశాల్లో ప్రవేశపెట్టింది. దీంతో ఇన్నాళ్లుగా ముం పు బాధలు పడుతున్న జిల్లా కేంద్రంలోని పలు కా లనీల ప్రజలకు ఆ బాధలు తప్పినట్లవుతోంది. వ ర్షాకాలంలో రాళ్లవాగు ఉప్పొంగి ఏడెనిమిది కాలనీలు నీట మునుగుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకున్న నీటిపారుదలశాఖ అధికారులు వాగుకు ఇరువైపులా కరకట్టల నిర్మాణానికి అంచనా వ్యయంతో కూడిన ప్రతిపాదనలను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అం దజేశారు. వరద రక్షణ గోడల నిర్మాణానికి పెద్ద మొ త్తంలో నిధులు, భూ సేకరణ అవసరం అవుతుం డగా తలకు మించిన భారంగా భావించిన కేసీఆర్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను పక్కనబెట్టింది.

# నీళ్లు లేక ఏవుసం సాగక నెర్రెలు బారుతున్న పంట పొలాలు

## దిక్కుతోచక ఆగమవుతున్న అన్నదాతలు





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) బంగారు పంటలు పండించే భూముల్లో నీరందక ఎండిపోతున్న పంటలే దర్శనమిస్తున్నాయి దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామంలోని బోయిని కొండయ్య నాలుగు ఎకరాలు నాటు పెట్టి బోరు పొయ్యక పూర్తిగా వరి చేను ఎండిపోయింది. అదే గ్రామానికి చెందిన అనిల్ అనే రైతు రెండు ఎకరాలు పొలం పెట్టి నీళ్లు లేక పూర్తిగా ఎండిపోయింది.

ఎప్పుడు లేని విధంగా ఈసారి రైతన్నకు గడ్డు పరిస్థితి ఎదురైంది. ఈ సీజన్ లో రైతన్నకు ఆశించిన నీరు రాక కండ్ల ముందే పంటలు ఎండి పోతుండడం చూసి అన్నదాతల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. రైతులు దిక్కులేని స్థితిలో ఉన్నారు. బోర్ల మీద ఆశ పెట్టుకున్న రైతు ఆ బోర్లు ఎండి ప్రతిరోజు కన్నీటి సాగు చేస్తున్నాడు. ఒకప్పటి ఆయకట్టు ఇప్పుడు పచ్చని పంటల స్థానంలో ఎండిపోయి జీవాలకు మేతగా మారుతున్నాయి. గ్రామాల్లో రైతులు బోర్లు బావుల కింద కొద్ది గొప్ప వరి సాగు చేశారు. కాల్వకు నీరు విడుదల చేయలేక పోవడం వల్ల పంట చేతికి రాకుండా పోతుందా అన్న ఆశతో సాగు చేసిన రైతులు త్రీవ ఆందోళన చెందుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి రిజర్వాయర్ నుండి నీరు విడుదల చేయించి కాల్వ నుండి వరి పొలాలకు అందించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు నీళ్లు వదలకపోతే మండల వ్యాప్తంగా రైతులు రోడ్లమీద పడే పరిస్థితి వస్తుందని అన్నారు.

# ఖర్చు రహిత నిరాడంబర పెళ్లిళ్లు చేసుకోవాలి..!

## పిలుపునిచ్చిన డాక్టర్ బైరి నరేష్





దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్):దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామంలో ఆదివారం మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపకులు సంఘసంస్కర్త డాక్టర్ బైరి నరేష్ ఆధ్వర్యంలో దౌపాటి ప్రశాంత్ తూడి రేష్మ లకు స్వఅభిమాన దండల పెళ్లి జరిగింది.

ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎంఎస్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు, డాక్టర్ బైరి నరేష్ మాట్లాడుతూ యువత ఖర్చులేని పెళ్లిళ్లు చేసుకోవాలని ఆడంబరాలకు పోయి ఐదుదారు సంవత్సరాలు కూడబెట్టిన డబ్బులను ఒక్కరోజు దుబారా చేయకూడదు అని సూచించారు. పెళ్లి సమయంలో ఆచార వ్యవహారాల పేరుతో సంస్కృతి సాంప్రదాయాల పేరుతో అనేక అనవసరమైన విషయాలు చోటుచేసుకుని వధువు వరుముల ఇద్దరి కుటుంబాలకు ఎంతో ఆర్థిక భారాన్ని మిగులుస్తుంది అన్నారు.

ఇద్దరు మనుషులు ఒకరినొకరు ఇష్టపడి కలిసి జీవిస్తానని ఒక సామాజిక ఒప్పందానికి వస్తే సరిపోతుంది అని కొద్దిమంది సమక్షంలో అతి తక్కువ ఖర్చుతో పెళ్లిళ్లు చేసుకోవాలని కోరారు. ఆధునిక కాలంలో కూడా కట్న కానుకలు కోరుకోవడం ఆడపిల్లల తల్లిదండ్రులకి దుఃఖాన్ని మిగులుస్తుంది అన్నారు. చాలామంది పెళ్లి ఖర్చు కారణంగా పెళ్లిని వాయిదా వేస్తూ వయసు ముదిరిపోతున్న పెళ్లి గురించి ఆలోచించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

ముహూర్తాలు జాతకాల పిచ్చితో చాలామంది పెళ్లిళ్లు జరగటం లేదు అన్నారు.

పూలే దంపతులు పెరియార్ దంపతులు చూపించిన పద్ధతిలో దండలు మార్చుకొని పెళ్లి చేసుకోవడం ద్వారా ఎంతో డబ్బు వృధా ను అరికట్టవచ్చు అన్నారు.

మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో 236 పెళ్ళి చేసినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యామ్నాయ సాంస్కృతిక వేదిక నాయకురాలు ఎన్ ఎన్ ఎస్ జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్ మాట్లాడుతూ,అన్ని ఆచారాలు అన్ని కట్టుబాట్లు మహిళలు కేంద్రంగా ఉన్నాయని మగవారు తమకు నచ్చినట్టుగా జీవిస్తున్నారు కానీ ఆడవారి జీవితమే కట్న కానుకలతో సంస్కృతి సాంప్రదాయాల పేరుతో ఆచార వ్యవహారాలతో బంధించబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు కూడా బాగా చదువుకోవాలని ఉద్యోగాలు చేయాలని ఆర్థికంగా ఎదిగితేనే గౌరవ మర్యాదలు దక్కుతాయి అని అన్నారు. పెళ్లి అయిన జంటలు ఒకరినొకరు అర్థం చేసుకోవడం అనవసరమైన ఖర్చులు చేయకుండా పొదుపుగా జీవించడం చేయాలని సూచించారు. రెండు కుటుంబాలను ఒప్పించి స్వా అభిమాన పద్ధతిలో పెళ్లి చేసుకున్న నూతన జంటకు మహనీయుల చిత్రపటం పుస్తకాలు కానుకగా ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులను ఉద్దేశించి చక్కటి చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు గట్టగల్ల రమేష్ , ఉపాధ్యక్షులు బాలెంల ఉమేష్ , ప్రచార కార్యదర్శి జీడి శివాజీ, అధికార ప్రతినిధి కొయ్యాడ రజిని, జిల్లా కార్య నిర్వహక అధ్యక్షులు ఇంజా రాంబాబు, యూత్ ప్రెసిడెంట్ గ్యార సురేష్, యూత్ సెక్రటరీ కందుల వినయ్ కుమార్, ప్రధాన సలహాదారులు జోగు కుమారస్వామి, వివిధ సంఘాల నుండి వచ్చిన నాయకులు, ఎం ఆర్ పి ఎస్, హైదరాబాద్ ఇంచార్జ్ ఏసు జనగామ జిల్లా వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎంఎన్ఎస్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం బైరి నరేష్ కుటుంబం చారిత్రక ప్రాధాన్యత కలిగిన కడవెండి గ్రామాన్ని సందర్శించి అక్కడి స్తూపాలను విగ్రహాలను సందర్శించారు.

# భయభ్రాంతులకు గురి చేసిన వారిపై కేసు నమోదు

మంచి ర్యాల పట్టణం సీసీసీ రాయల్‌టాకీస్ సమీపంలో టీ స్టాల్ నడిపే రాయిపాటి అన్వేష్‌ను భయభ్రాంతుల కుగురి చేసిన ముగ్గిరిపై కేసు నమోదు చేసినట్టు మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ తెలిపారు. ఆదివారం ఏసీ పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ యన వివరాలు వెల్లడించారు. నస్పూర్‌కు చెందిన ఎండీ నహీం పాషా, శ్రీరాంపూర్‌కు చెందిన కొంటు రాజేందర్ అతని స్నేహితుడు నల్ల నాగేంద్రప్రసాద్ లు రాయల్‌టాకీస్ సమీపంలోని హరిహర టీస్టాల్ నడిపే రాయిపాటి అన్వేష్‌ను తాము విలేకరులం అం టూ ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా సెక్రటరీ అని చెబుతూ నీకు అనుమతి ఉందా అంటూ ట్రేడ్ లైసెన్స్ లేకుం డా టీ స్టాల్ నడుపుతున్నావంటూ బెదిరింపులకు గు రి చేశారు. డబ్బులు ఇవ్వాలని బెదిరించినప్పటికీ అ న్వేష్ డబ్బులు ఇవ్వకపోవడంతో షాపు ఎట్లా నడు పుతావంటూ బెదిరింపులకు గురి చేయడంతో అతనికి ఫోన్‌పే ద్వారా పదివేల రూపా యలు చెల్లించాడు. ఈ విష యం ఎవరికైనా చెబితే అంతు చూస్తామని బెదిరించాడు. అన్వే ష్ పోలీసులకు ఫిర్యాదు చేయ డంతో కేసు దర్యాప్తు చేసి నింది తులలో నహీం పాషా, కొంటు రాజేందర్‌ను అదుపులోకి తీసు కున్నారు. నల్ల నాగేంద్రప్రసాద్ పరారీలో ఉన్నాడు. నహీం పా షా ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యా ల జిల్లా జనరల్ సెక్రటరీగా పని చేస్తున్నాడు. ఎలక్షన్ సమయం లో ఎమ్మెల్యేగా పోటీ చేసి అప్పుల పాలయ్యాడు. దీం తో వీరు ముగ్గురు ఎలాగైన డబ్బులు సంపా దించాలని ఆలోచనతో ఆర్టీఐ యాక్టు ద్వారా సమాచారం సేకరించి తక్కువ ధరలకు భూములు కొన్న సమా చారం సేకరించి వారిని భయభ్రాంతులకు గురి చేసే వారు. గతంలో ఎవరైన బాధితులు ఉన్నట్లయితే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 09)


నాగారం మండల పరిధిలోని పసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987 – 1988 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు 38 సంవత్సరాల తరువాత ఒకేసారి కలుసుకోవడంతో పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్య చెప్పిన గురువులు అయిన మురళీధర్ రెడ్డి, దండ నర్సిరెడ్డి, రామ్ రెడ్డి, చిత్తలూరి లింగయ్య లను మొమెంటో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. పూర్వ విద్యార్థులకు అందరికీ తీపి జ్ఞాపకంగా మోమెంటోని అందజేశారు. ఆటలు ఆడి పాటలు పాడి తమ యొక్క చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గెండెల శ్రీనివాసు,గుండాగాని శ్రీనివాసు, ఇరుగు వెంకటేశ్వర్లు, కోటమర్తి శ్రీనివాసు,మొలిశెట్టి రామరత్నం, గుమ్మడి శ్రీనివాస్,యాద రాము, కమటం మంజుల,మామిడి భారతమ్మ,గుండగాని మాధవి తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఎమ్మెల్యేతో సమస్యల పరిష్కారం

## వర్దన్నపేట వంశరాజుల కాలనీని అప్పటికప్పుడు సందర్శించిన అధికార యంత్రాంగం

## సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే నాగరాజుకు కాలనీ వాసుల కృతజ్ఞతలు




నమస్తే హైదరాబాద్ : :నియోజకవర్గం వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ యువర్ ఎమ్మెల్యేకు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో అప్పటికప్పుడు అధికార యంత్రాంగం స్పందించి గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్నారు.అందులో భాగంగా వర్దన్నపేట పట్టణంలోని వంశరాజుల కాలనీలో వీధిలైట్లు, కరెంటు సమస్య,డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉందని డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ కాల్ రావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్ బాబు ను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించడంతో మున్సిపల్ అధికారులు,సిబ్బంది సకాలంలో స్పందించి ఆదివారం ఉదయం తమ సిబ్బందితో కలిసి కాలనీని సందర్శించి మురికి కాలువలు శుభ్రం చేపించారు.డయల్ యువర్ ఎమ్మెల్యేకి కాల్ చేసి చెప్పగానే 24 గంటల్లోపే స్పందించి తమ సమస్యను పరిష్కరించినందుకు వంశరాజుల కాలనీ ప్రజలు ఎమ్మెల్యే నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రతిష్టాత్మకంగా తీసుకొని సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు డబ్బులు ఖర్చు చేసుకొని తన దగ్గరికి రాకుండా ఉచితంగా ఒక టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 గత కొద్ది నెలల క్రితమే నెంబర్ ప్రారంభించారు.నియోజకవర్గ ప్రజలందరూ ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోపరుచుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# భాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నేతల చేయూత

## ఆర్థిక సహాయం అందజేసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్





నమస్తే హైదరాబాద్ : బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకులు చేయుతనందించి ఉ

దారతను చాటుకున్నారు. మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఎండీ ఖలీల్,నిమ్మనబోయిన రమేష్ లు ఇటీవల మరణించగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా నాయకులు సహృదయ చోటు బాయ్ ఇరు కుటుంబాలకు 50కిలోల చొప్పున బియ్యం అందజేయగా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ ఖలీల్ కుటుంబానికి రెండు వేల రూపాయలు,రమేష్ కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తూల్ల రవి, నాయకులు వలిపాషా,గజ్జెల సదయ్య,నాంపల్లి యాదగిరి,గుంటి కుమారస్వామి,మడత ప్రశాంత్, తీగల సునీతా గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం

## వర్ధన్నపేట సమితి అధ్యక్షులు రవీందర్

నమస్తే హైదరాబాద్ : ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన జీవో నెంబర్ (6 )లో ఆఫీస్ సబార్డినెట్ నైట్ వాచ్మెన్ పోస్టులను న్యూమరైజ్ చేస్తూ కారుణ్య నియామకంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమించడం వల్ల తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందని వర్ధన్నపేట సమితి అధ్యక్షులు కొత్తపల్లి రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 25 సంవత్సరంలుగా ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న ఆఫీస్ సబార్డినేట్లకు అన్ని అర్హతలు ఉండి డిగ్రీ,పీజీ,బీటెక్ చదివి అర్హతలు ఉన్నప్పటికీ జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ఖాళీలు లేవని ఆఫీస్ సబార్డినేట్ మాత్రమే ఖాళీలు చూపించడంతో కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఆఫీస్ సభాఆర్డినేటుగా ఉద్యోగంలో చేరి 25 సంవత్సరంల నుండి ప్రవెూషన్ల కోసం ఎదురుచూస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం ఖాళీలు లేవనే సాకుతో ప్రమోషన్ కల్పించకుండా ఇతర డిపార్ట్మెంట్ల నుండి వచ్చిన వారికి మాత్రం జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ సర్వీస్ లో ఉన్న ఆఫీస్ అపార్ట్మెంట్లకు తీరని అన్యాయం



చేస్తుందని ఆరోపించారు. 25 సంవత్సరముల క్రితం అపాయింట్ అయ్యి సర్వీస్ చేస్తున్న ప్రమోషన్ కు నోచుకోకుండా ఈ జిఓ నెం (6) తో ఇప్పటికైనా మా మీద ప్రభుత్వం చొరవ చూపి తమకు కూడా న్యూమరైజ్ పోస్ట్ చేసి తమ అర్హత తగ్గ జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట సమితి కార్యదర్శి మునుకుంట్ల వెంకటేశ్వర్లు,అసోసియేట్ అధ్యక్షులు ఎండి జావేద్,ఉపాధ్యక్షులు కంచర్ల ప్రభుదాస్,కోఆప్షన్ సభ్యులు గాయల సుమన్, మహిళా అధ్యక్షురాలు అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కబ్జాల గురించి మాట్లాడడం సిగ్గుచేటు

- పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ కోనారెడ్డి చెరువు కట్టను పట్టించుకోలేదు
- కోనారెడ్డి చెరువు కబ్జాకు గురైందని ఇప్పుడే గుర్తొచ్చిందా
- వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



నమస్తే హైదరాబాద్ : :బిఆర్ఎస్ నాయకులు కోనారెడ్డి చెరువు కబ్జాల గురించి మాట్లాడడం సిగ్గుచేటని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ అధికారంలో కోనారెడ్డి చెరువు కట్ట తెగితే ఒక్క రూపాయి పని చెయ్యలేదు,తట్టెడు మట్టి గాని పోసిన పాపాన పోలేదని మండిపడ్డారు.కోనారెడ్డి చెరువు కబ్జా అయిందని ఇప్పుడే గుర్తొచ్చిందా? గత పది సంవత్సరాలుగా చెరువు కబ్జా గురించి నోరు మెదుపలేదు ఎందుకని ప్రశ్నించారు.ఏదైనా ఉంటే అది లీగల్ గా అధికార యంత్రాంగం చూసుకుంటుందని పార్టీలకు సంబంధం లేదన్నారు. నేడు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు గత సంవత్సరం వర్షాకాలంలో,అదేవిధంగా ఈ సంవత్సరం వర్షాకాలంలో మళ్ళీ చెరువు కట్ట తెగకుండ అధికారులను అప్రమత్తం చేసి కట్టను కాపాడడం జరిగిందని తెలిపారు.చెరువు అభివృద్ధి గురించి ఎమ్మెల్యే నాగరాజు అసెంబ్లీలో మాట్లాడడం జరగిందని,అంతేకాకుండా ఈ మధ్య కోనారెడ్డి చెరువు ఊర కాలువలు,ఎస్సారెస్పి కాలువలు ఎండ,నీడ అనకుండా సంబంధిత అధికారులను వెంటబెట్టుకొని ల్యాబర్తి,వెంకట్రావుపల్లి,రావూరు, రోల్లకల్లు గ్రామాలలోని పంటపొలాల వెంబడి కాలువల వెంబడి క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పూడిక మట్టిని కాలువల్లో కంప చెట్లను జెసిబిలతో తొలగించి కాలువల ద్వారా నీటిని పంటపొలాలకి అందించిన ఘనత మా నాయకులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకే దక్కుతుందని అన్నారు.ఎస్సారెస్పీ నీటిని కాల్వల ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఎకరాకు నీరు అందించడంతో ఇవ్వాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.కానీ గత పది సంవత్సరాలుగా మీ బిఆర్ఎస్ పాలనలో ఏనాడైనా చెరువును గానీ, కాలువలను గానీ కోనారెడ్డీ చెరువు ఆయకట్టు రైతులను గాని పట్టించుకున్నారా...? అని బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు.ఒక భాధ్యత గల కాంగ్రెస్ పార్టీలో అధికార ప్రతినిధి హోదాలో పనిచేస్తున్న పెద్ద మనిషిని వార్డు మెంబర్ గా గెలువలేవు అనడం విలువలు మరచి మాట్లాడడమేనని,ఏ మాత్రం సహేతుకం కాదన్నారు.కోనారెడ్డి చెరువు కబ్జాపై బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు.కోనారెడ్డి చెరువునే కాదు,గత పది సంవత్సరాల కాలంలో కబ్జాలకు గురైన వాటి పై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో కనీసం బిఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు.

# స్త్రీ లేనిది సృష్టి లేదని మరువరాదు

## డాక్టర్ అనితా రెడ్డి





నమస్తే హైదరాబాద్ : :స్త్రీ లేనిదే సృష్టి లేదని మరువకూడదని వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి సూచించారు.ఆదివారం వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన బాలసముద్రంలోని కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నేషనల్ చైర్మన్ డాక్టర్ రామానుజస్వామి ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి, గౌరవ అతిథిగా సౌతిండియా చైర్మన్ డాక్టర్ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.మహిళా సాధికారత గురించి ప్రతి ఒక్కరూ మాట్లాడారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజ నిర్మాణంలో కుటుంబాల సుస్థిరతలో, ఆర్థిక,సామాజిక,సాంస్కృతిక రంగాలలో మహిళల పాత్ర అమూల్య మైనదని,మహిళలు తమ ప్రతిభ, శక్తి, సంకల్పంతో ప్రతి రంగంలోను ముందుకు సాగుతున్నారని తెలిపారు.వారి కృషి, పట్టుదల, అంకిత భావం అందరికీ ప్రేరణ అన్నారు.మహిళల సాధికారత,సమానత్వం కోసం చేస్తున్న ప్రతి ప్రయత్నం సమాజాన్ని మరింత అభివృద్ధి దిశగా మార్చుతుందని తెలిపారు.మహిళల హక్కులను గౌరవించి,వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు కుటుంబం,సమాజం,ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు.మహిళలపై హింస, వివక్షను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సమాజంలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయడానికి, వారి స్వప్నాలను సాకారం చేయడానికి వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ పని చేస్తుందని అన్నారు.అనంతరం వివిధ రంగాలలో విశేష కృషి, వినియోగదారుల రక్షణ చట్టం పై విస్తృత స్థాయిలో పని చేసిన మహిళలను ఘనంగా ఉమెన్ ఎక్సిలెన్సి అవార్డుతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ కేశవరెడ్డి,రత్నమాల,సుజాత, అంజనీదేవి,సురేందర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# భయబ్రాంతులకు గురి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

## పోలీసులపై వారు విధులు నిర్వర్తించే స్టేషన్ లోనే ఫిర్యాదు చేసిన యువకులు

## యువకులను బెదిరించి మూడు వేల రూపాయలు తీసుకున్నారంటున్న యువకులు

నమస్తే హైదరాబాద్ : :ఇద్దరు యువకులను భయభ్రాంతులకు గురి చేసి తమ నుండి డబ్బులు తీసుకున్నారని పోలీసులపై ఇద్దరు యువకులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే వర్ధన్నపేట మండలంలోని కడారి గూడెం గ్రామానికి చెందిన సిలువేరు రాజు,ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చెలుకలపల్లి రాకేష్ లు వర్ధదన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని బోయినపల్లి వైన్స్ లో మద్యం కొనుగోలు చేసి కట్ర్యాల,కొత్తపల్లి గ్రామ రహదారి పక్కన ఉన్న ఓ మామిడి తోటలో మద్యం సేవిస్తున్నారు.అదే సమయంలో డ్యూటీలో ఉన్న వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు యువకులు మద్యం సేవిస్తూ కనిపించారు. దీంతో ఇద్దరు కానిస్టేబుళు సదరు యువకులనుc వారి ఫోన్లో ఫోటో తీసి మీరు బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఫోటోలు మా వద్ద ఉన్నాయి. మీ పైన కేసు నమోదు చేయడం జరుగుతుందని బెదిరించడంతోయువకులు భయభ్రాంతులకు గురై బ్రతిమాలారు.అయినా వినని సదరు కానిస్టేబుళ్లు మీపై కేసు పెట్టొద్దు అంటే కొంత మాకు అప్పజెప్పాలి అని, లేదంటే కేసు అవుతుందని బెదిరింపులకు గురి చేశారు.దీంతో యువకులు చేసేది ఏమి లేక ఎంత బ్రతిమాలీనా కానిస్టేబుళ్లు వినకపోవడంతో అప్పటికప్పుడు తమకు తెలిసిన వారిని డబ్బులు ఫోన్ పే చేయాల్సిందిగా కోరగా వారు డబ్బులు పంపారు.అయితే యువకులు తమ వద్ద నగదు లేదని చెప్పి ఫోన్ పే ద్వారా పంపిస్తామని చెప్పడంతో ఆ డబ్బులను కానిస్టేబుళు తమకు చెందిన వారికి పంపించమని చెప్పడంతో మూడు వేల రూపాయలు పంపించి ఆ పోలీసుల బారి నుండి తప్పించుకున్నారు. అయితే సదరు యువకులు ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది.ఆదివారం యువకులు స్థానిక పోలీస్ స్టేషన్ లో సదరు కానిస్టేబుళ్లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇక ఉన్నంతధికారులు ఈ అవినీతి పోలీస్ కానిస్టేబుళ్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ఎదురుచూడాలి.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు నిధులు కేటాయింపు


- జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్ర వ్యాప్తంగా 55పాఠశాలలకు 11వేల కోట్ల నిధుల కేటాయింపు
- స్టేషన్ ఘనపూర్ లో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు
- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నిధులు కేటాయించడం హర్షనీయం
- సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి




నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తూ నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల ఏర్పాటుకు (ఒక్కో పాఠశాలకు 200కోట్ల చొప్పున) మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 55పాఠశాలలకు 11వేల కోట్ల నిధులను కేటాయిస్తూ జీవో జారీ చేయడం హర్షించదగిన విషయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కాబోతుందని వెల్లడించారు. ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ల ఏర్పాటుకు 11వేల కోట్ల నిధులు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పక్షాన,రాష్ట్రప్రజల పక్షాన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు

### ఈసారి రాములమ్మకు,అద్దంకి దయాకర్ శంకర్ నాయక్ కు అవకాశం







నమస్తే హైదరాబాద్ : :తెలంగాణలో జరగనున్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి నాలుగు స్థానాలు రానున్నాయి. అయితే ఆ నాలుగింటిలో ఒక స్థానాన్ని మిత్రపక్షమైన సీపీఐకి కేటాయించింది హస్తం పార్టీ. కాగా మిగతా ముగ్గురు అభ్యర్థులపై తీవ్ర కసరత్తు చేసిన కాంగ్రెస్ నాయకత్వం పేర్లు ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్,విజయశాంతి, కేతావత్ శంకర్ నాయక్ పేర్లను కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించింది. మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ,ఒకటి ఎస్టీకి కేటాయించగా,మరొకటి మహిళకు కేటాయిస్తూ అన్ని వర్గాలకు అవకాశం కల్పించే ప్రయత్నం చేసింది. అయితే ఈ ముగ్గురు అభ్యర్థుల ఎంపిక కోసం సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ఉత్తమ్ కుమార్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ పెద్దలతో సుదీర్ఘ మంతనాలు జరిపారు. రాష్ట్ర ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షీ నటరాజన్‌తో రాష్ట్ర నాయకులు జరిపిన జూమ్ మీటింగ్‌తో అభ్యర్థులు ఫైనల్ అయినట్టు తెలుస్తోంది. కాగా గత ఎన్నికల్లో పోటీ చేసిన వారికి,కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల్లో ఉన్నవారికి కాకుండా పార్టీకి చాలా రోజులుగా విధేయంగా ఉన్నవారికి,కీలక వ్యక్తులకు ఈసారి అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించినట్టు సమాచారం.

## ఎమ్మెల్యే నాగరాజు చొరవతోనే ఎస్సారెస్పి జలాలు విడుదల

### మాజీ మంత్రి ఎర్రబెల్లి వల్లే నీళ్లు వచ్చాయనడం విడ్డూరం

### డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి



నమస్తే హైదరాబాద్ : :ఎస్సారెస్పి జలాలు విడుదల చేయడంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కీలక పాత్ర పోషించారని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి వల్లే ఎస్సారెస్పి జలాలు విడుదల అయ్యాయని బిఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు కట్ట పనులు పూర్తి చేసి చెరువును అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నాగరాజు కృషి చేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సహకారంతో ఎమ్మెల్యే నాగరాజు నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేవిధంగా అధికారులను సమయాత్తం చేసి పనులు చేపడుతున్నారని అన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫోన్ లో మాట్లాడి ఎస్సారెస్పి 282 కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని తద్వారా పది గ్రామాల రైతులకు మేలు జరుగుతుందని కోరడం ద్వారానే ఎస్సారెస్పి జలాలు విడుదల చేశారని అనడం సరైంది కాదని దయాకర్ రావు అసలు ఎమ్మెల్యేనే కానప్పుడు తను చెబితేనే నీటిని విడుదల చేశారని చెప్పుకోవడం వల్ల వారి డొల్ల తనం బయటపడిందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గంలో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయపరుస్తూ చెరువులను, కాలువలను సందర్శించి వెంటనే తగిన ఏర్పాట్లు చేపిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎన్ఎస్ఎస్ నాయకులు గబ్బెట బాబు,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



నమస్తే హైదరాబాద్ : వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్ అని,ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ పై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝూతో పాటు,సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు,బదిలీపై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝూతో పాటు డిసిపి రవీందర్‌లను పుష్పగుచ్చాలు అందజేసి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం వుందని, ఒఎస్డీగాను,ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్‌గా కుడా వరంగల్‌లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని,నేరస్థులను పట్టుకోవడం వరంగల్ పోలీసులు దిట్ట అని,ఎలాంటి పని అయిన దానిని విజయవంతంగా పూర్తి చేయడంలో వరంగల్ పోలీసుల ప్రత్యేకతని,రాణిరుద్రమ దేవి పాలించిన ఈ నెలపై పనిచేసినందుకు నేను గర్వపడుతున్నాని పోలీస్ కమిషనర్ తెలిపారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్‌జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని,ఇక్కడి అధికారులు,సిబ్బంది సమన్వయంతో చేయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు.

పూల వాహనంలో అంబర్ కిషోర్ ఝూకు ఘనంగా వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు.

ఈ కార్యక్రమంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్,అంకిత్‌కుమార్,ఏఎస్పీ చైతన్య,అదనపు డిసిపిలురవి,సురేష్‌కుమార్‌తో పాటు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్,పరిపాలన విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల వరం ఇందిరమ్మ పథకం

- సీతక్క కాలనిగా నామకరణం చేసుకున్న లబ్దిదారులు
- ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు.
- సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.
- రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



నమస్తే హైదరాబాద్ : :ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం లోని గ్రామంలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఈ రోజు జిల్లాలో మొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్‌ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,తహాశీలదార్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజనీతి శాస్త్ర విభాగంలో సెమినార్ హాల్ నిర్మాణం ఆదర్శం

## కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి

నమస్తే హైదరాబాద్ : :కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో పూర్వ విద్యార్థులు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన అల్యూమిని సెమినార్ హాల్ ను ఆదివారం కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రాజనీతి శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ అధ్యక్షత వహించగా వీసీ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ ఈ విభాగంలో టీచర్స్,స్కాలర్స్,స్టూడెంట్స్,పూర్వ విద్యార్థులందరూ స్వయంగా గతంలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ సమావేశంలో నిర్ణయాలు తీసుకొని స్వయంగా ప్రభుత్వము నుండి ఎలాంటి సహకారం లేకుండా స్వంత నిధులతో సెమినార్ హాల్ ను నిర్మించడం కాకతీయ యూనివర్సిటీకి రాజనీతి శాస్త్ర విభాగం ఆదర్శనీయమని ఈ విభాగంలో ఏ విధంగా అయితే పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి వారికి వారే నిధులు సమకూర్చుకొని పని చేస్తూ ఉన్నారో యూనివర్సిటీలో ఉన్న అన్ని విభాగాలు కూడా ఇదే రకంగా పూర్వ విద్యార్థుల సహాయంతో అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాజనీతి శాస్త్ర అధ్యాపకులు





వారి సమస్యలను నా ముందు ఉంచారు.వారికి అవసరమైన రూములు, కంప్యూటర్స్,ఫర్నిచర్ మొదలగు అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలియజేశారు.వీరు చేసిన కృషి అద్భుతమని సంకల్పం ఉంటే చేయలేనిది ఏది లేదని నిరూపించారని అధ్యాపకులను విద్యార్థులను అభినందించారు.యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మాట్లాడుతూ అంబేద్కర్ సూచనలకు అనుగుణంగా పే బ్యాక్ సొసైటీ అనే నినాదాన్ని అందుకొని పూర్వ విద్యార్థులందరూ ముందుకు రావడం అభినందనీయమని రాజనీతి శాస్త్రం నా స్వంత డిపార్ట్మెంట్ అయినందుకు నాకు చాలా గర్వంగా ఉందని ఈ డిపార్ట్మెంట్ అభివృద్ధి కోసం నా వంతు సహకారం అందిస్తానని విసి సహాయం తీసుకుని అధ్యాపకుల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కాకతీయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ. మనోహర్,ప్రొఫెసర్,ఎస్. డి.ఎల్.సి.ఈ.డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సురేష్ లాల్,ఎసిపి జితేందర్ రెడ్డి,రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్.జి.కృష్ణయ్య,ప్రొఫెసర్ జి.వీరన్న,ప్రొఫెసర్ కె. రఘురాం రెడ్డి,డాక్టర్.హరిప్రసాద్,డాక్టర్.వడ్లకొండ సత్యనారాయణ,డాక్టర్ నాగరాజు వాడపల్లి,డాక్టర్. బి.సారంగపాణి,డాక్టర్.ఇండ్ల నాగేశ్వరరావు, డాక్టర్.చిర్ర.రాజు,స్కాలర్స్ బి. నరసింహారావు, మాదాసి రమేష్,తాళ్లపల్లి నరేష్,అంకిల్ల శంకర్, కల్లె పెల్లి ప్రశాంత్,జి.సురేష్,కె.ప్రసాద్,ఇతర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గాండ్ల కులస్థుల సంక్షేమానికి, అభివృద్ధికి, అభ్యున్నతికి కృషి చేస్తా

### అఖిల గాండ్ల తెలికుల నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన ఎంపీ కడియం కావ్య

నమస్తే హైదరాబాద్ : :గాండ్ల కులస్థుల %అ%,అభివృద్ధికి,అభ్యున్నతికి కృషి చేస్తానని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు.ఆదివారం పెద్ద పెండ్యాల ఆర్.కే గార్డెన్స్ లో అఖిల గాండ్ల తెలికుల సంఘం హనుమకొండ జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా రాణించినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు.మహిళలు ఉద్యోగ పరంగా, రాజకీయ పరంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.అధ్యక్షుడు డాక్టర్ జక్కం సురేదర్ చేస్తున్న సామాజిక,సేవా కార్యక్రమాల వల్ల అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగిందని అన్నారు. గానుగ నూనెలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తున్నాయని వెల్లడించారు.గాండ్ల కులస్తులు ఐకమత్యంగా వారి హక్కుల కోసం పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గాండ్ల కులం అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తానని,సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.తన ఎంపీ లాడ్స్ నుండి గాండ్ల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరు ఇస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,రాష్ట్ర మహిళా అధ్యక్షులు అన్నపూర్ణ,రాష్ట్ర మహిళా ట్రెజరర్ పుష్పలత,జిల్లా మహిళా అధ్యక్షులు ఉమా,రాష్ట్ర ఉపాధ్యక్షులు రాము,అధ్యక్షులు జక్కం సురేందర్, ప్రధాన కార్యదర్శి శివ,తదితరులు పాల్గొన్నారు.







# యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

### కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలి

### రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### సమావేశంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ






నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరింత వేగం పెంచాలని రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా యుద్ధ ప్రతిపాదికన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రెండు,మూడు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఆదివారం రాత్రి మంత్రి తన నివాసంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు,కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రభుత్వ లక్ష్యాలకు,ఆలోచనల ప్రకారం కలెక్టర్లు పనిచేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కలెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం పై కలెక్టర్లకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని అన్నారు.కాలయాపన చేయకూడదని,లబ్ధిదారుల ఎంపికలో స్థానిక శాసన సభ్యుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని కలెక్టర్ లే తుది నిర్ణయం తీసుకోవాలన్నారు.ఎంపికలో నిరుపేదలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు.నిర్మాణం పూర్తి అయిన 2 బి హెచ్ కే ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి.అసంపూర్తిగా ఉన్న వాటిని కాంట్రాక్టర్లు పూర్తి చేయని పక్షంలో లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగునీరు,త్రాగునీరుకు ఎలాంటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వరంగల్ జిల్లాలోని ఎయిర్ పోర్ట్,ఔటర్ రింగ్ రోడ్డు,ఇన్నర్ రింగురోడ్డుకు భూసేకరణను వేగవతం చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

# పదో తరగతి విద్యార్థులకు కలెక్టర్ సూపర్ ఆఫర్..

అతను జిల్లా పరిపాలనాధికారి.. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో బిజీగా ఉంటారు. విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని నమ్మిన అధికారి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు కూడా రూపొందిస్తుంటారు. వారిని చదువుల్లో ప్రోత్సహించేందుకు వినూత్నంగా బంపర్ ఆఫర్లను కూడా ప్రకటిస్తున్నారు. అతను ఎవరో కాదు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుయాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అనతి కాలంలోనే జిల్లా పాలనాధికారిగా తనదైన ముద్రను



వేసుకున్నారు. నిత్యం పర్యటనలతో యంత్రాంగాన్ని ఉరుకులు, పరుగులు పెట్టిస్తుంటారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టారు. అయితే.. పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో ఆయన జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తుంటారు. టెన్త్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు ఆయన బంపర్ ఆఫర్ ప్రకటించారు. పదవ తరగతిలో పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన 70మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో సిద్ధంగా ఉంచిన సైకిళ్లను కలెక్టర్ పరిశీలించారు. యాదాద్రి జిల్లాలోని 192 ప్రభుత్వ పాఠశాలల్లో 6,074 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారు. ఇప్పటికే పరీక్షల సన్నద్ధత కోసం తలుపుతట్టు అనే వినూత్న కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. తాజాగా టెన్త్ లో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు సైకిల్ ఇస్తానని బంపర్ ఆఫర్ ప్రకటించారు. కష్టపడి చదవి మంచి మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులను కోరారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిళ్లు ఇవ్వడంతో పాటు వారి తల్లిదండ్రులను సన్మానిస్తామని చెప్పారు.

# మన శరీరం వేరు లోపల ఉన్న ఆత్మ వేరు

- యు కెన్ దు ఎనీ థింగ్ ఇన్ ఫోకస్
- భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి
- అంగరంగం వైభవంగా ఉమెన్ ఐకాన్ అవార్డ్స్2025
- విస్డం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవవేడుకలు



నమస్తే హైదరాబాద్ : :మన శరీరం వేరు లోపల ఉన్న ఆత్మ వేరని,యు కెన్ దు ఎనీ థింగ్ ఇన్ ఫోకస్ అని భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి అన్నారు.హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విస్డం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉమెన్ ఐకాన్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఉమెన్ ఐకాన్ అవా ర్డ్స్ 2025 అంగరంగం వైభవంగా నిర్వహించారు.రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభను కనబరచిన 51 మంది మహిళలకు ఉమెన్ ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు.విస్డం చారిటబుల్ ట్రస్ట్ సంస్థ గత ఐదు సంవత్సరాల నుండి ప్రతిరోజు యాచకులకు నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట





ఉమెన్స్ ప్రిసన్ (సబ్ జైల్ ) సూపర్డెంట్ లక్ష్మీ శృతి మాట్లాడుతూ చిన్నతనంలోనే ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని కష్టపడి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నానని మహిళలు తలుచుకుంటే ఏదై నా సాధించగలరని పట్టుదలతో ముందుకెళ్లాలని మహిళలకు సూచించారు.భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి, రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి, గ్రేటర్ వరంగ ల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,జూనియర్ అసి స్టెంట్ ఉమెన్స్ స్పెషల్ ప్రిసన్ నర్సంపేట్ కొండపల్లి ఉమాదేవి లు పాల్గొన్నారు.అనంతరం భద్రకాళి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్,ఈవో శేషు భారతి మాట్లాడుతూ మన శరీరం వేరు లోపల ఉన్న ఆత్మ వేరు నేను స్పిరిచువల్ మాస్టర్ గా మీకు తెలియజేస్తున్నది ఏమిటంటే పైన ఉండే శరీరం వేరు లోపల ఉండే ఆత్మ వేరు ఎప్పుడైతే ఈ ఆత్మకి, శరీరానికి సంయోగం అంటే కనెక్టివిటీ వస్తుందో మీరు ఆ అమ్మవారిని గమనిస్తారని చెప్పారు. అందుకే మాక్సిమం అమ్మని చూడండి ప్రేమగా వెళ్లి ఐదు నిమిషాలు కళ్ళు మూసుకుని మీరు అమ్మే పవర్ ఇంకెవరూ లేరు ఆ భావనతో మీకు ఏం కావాలో చెప్పుకోండి ఖచ్చితంగా అవుతాయని తెలిపారు.ఇది మర్చిపోవద్దు అని చెప్తూ,ఎవరెవరికి ఏమేమి కావాలో ఆ గోల్స్ రాసుకోండి నోట్స్ లో రాసుకొని క్రియేట్ యువర్ డే ఎవ్రీడే క్రియేట్ చేయండి మీరు కోరుకున్నది సాధిస్తారు అన్నారు.స్త్రీ అద్భుతమైన అద్భుతాలు చేస్తుంది ఆది పరాశక్తి ఆత్మ శక్తితో ఆదిపరాశక్తిగా మారి మీ సమస్యలన్నీ ఇట్లా క్లియర్ అయిపోతాయి,అమ్మాయిల్ని ఆత్మ శక్తితో పెంచాలి హితువు పలికారు.చదువు కోరుకుంటే వస్తుంది మీరు కోరడమే ప్రేమగా మీలో ఉన్న అమ్మని ప్రేమగా పిలవండి ప్రేమగా చెప్పండి గుడికి వెళ్ళినా ఇక్కడికి వచ్చినా మీ ఇంట్లోకి వచ్చిందా యు కెన్ డు ఎనీ థింగ్ ఇస్ ఫోకస్ ఆల్ ద బెస్ట్ అద్భుతమైన శక్తి ఆత్మజ్ఞానంలో ఉంది ఆ జ్ఞానాన్ని గనక మనం పట్టుకుంటే ఏదైనా సాదిస్తాము అని చెప్పారు.అలాగే విస్డం చారిటబుల్ ట్రస్ట్ దత్తత తీసుకొన్న ఫిసికల్ చాలెంజ్ క్రికెటర్ రాకేష్ గౌడ్ మాట్లాడుతూ వృత్తి గీత కార్మికుడు అయినప్పటికీ నన్ను చేరదీసి ఈ ట్రస్టు ఆధ్వర్యంలో నాకు వీల్ చైర్ అందించి ఇప్పటివరకు ఎనిమిది సార్లు వీల్ చైర్ చాలెంజ్ క్రికెట్ క్రీడలలో పాల్గొనేందుకు తీర్చిదిద్దారని తెలిపారు.తర్వాత ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు అందరూ వారి వారి అనుభవాలను సందేశాలను సంక్షిప్తంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఉమెన్స్ ప్రిసన్ సూపర్డెంట్ లక్ష్మీ శృతి,భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి,రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,జూనియర్ అసిస్టెంట్ ఉమె న్స్ స్పెషల్ ప్రిసన్ నర్సంపేట్ కొండపల్లి ఉమాదేవి,జర్నలిస్ట్ సుమన్ టీవీ వరంగల్ బచ్చు స్వాతి,అగ్రికల్చర్ ఆఫీసర్ కొత్త శ్రీప్రియ, మోటివేషనల్ స్పీకర్ వీణదారి కేవంగల్,టీవీ అశోక్ కుమార్ సభాధ్యక్షులు,ప్రముఖ రచయిత్రి కవయిత్రి డాక్టర్ వనపర్తి పద్మావతి,సామాజికవేత్త బూర రామచందర్ సీనియర్ జర్నలిస్ట్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు యాంసాని శ్రీనివాస్,యామ్స్ పెన్ ఇంగ్లీష్ డైలీ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్, విస్డం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అనుమాండ్ల నాగరాజు,వైస్ చైర్మన్ పగిడిపాటి రాజు,ట్రెజరర్ డాక్టర్ మునిగాల యాకోబు,డైరెక్టర్లు డాక్టర్ జనక్ ప్రసాద్,డాక్టర్ రోహన్,సందీప్ కృష్ణ,యాంకర్ గజ్జి దయాకర్,తదితరులు పాల్గొన్నారు.

# పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్ ప్రారంభం.. నాగ్‌పూర్ సీఎం ఫడ్నవీస్ హాజరు

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్ ఆదివారం (మార్చి 9) ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హాజరయ్యారు. బాబా రామ్‌దేవ్ ఇద్దరికీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఫడ్నవీస్ మాట్లాడుతూ.. విదర్భ ప్రజల తరపున బాబా రామ్‌దేవ్, న ఆచార్య బాలకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. 9 యేళ్ల క్రితం ఇదే రోజున మెగా ఫుడ్ పార్క్ కు పునాది వేసిన విషయం నాకు గుర్తుందని ముఖ్యమంత్రి ఫడ్నవీస్ అన్నారు. చాలా సమస్యలు తలెత్తాయి. నేను రామ్‌దేవ్, ఆచార్యతో మాట్లాడినప్పుడల్లా వారు నాగ్‌పూర్ గురించి నన్ను ఆందోళన చెందవద్దని, మేము ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. వారు అన్నట్లుగానే దానిని పూర్తి చేసి నిరూపించారు. ఈ మేరకు సంభాషణ జరుగుతుండగా పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్‌లో తయారైన జ్యూస్ తాగుతూ చాలా బాగుందని ముఖ్యమంత్రి అన్నారు.భూమిని ఉచితంగా ఇవ్వలేదు.. సీఎం ఫడ్నవీస్‌బాబా రామ్‌దేవ్‌ను నాగ్‌పూర్‌కు ఆహ్వానించినప్పుడు.. అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు ఆయనకు ఉచితంగా భూమి ఇస్తామని ఫోన్ చేసినట్లు సీఎం ఫడ్నవీస్ అన్నారు. అయితే తాను, గడ్కరీ.. కలిసి బాబా రాందేవ్‌ని తమ రాష్ట్రానికి అహ్వానించడంతో ఆయన నాగ్‌పూర్‌కే వస్తానని చెప్పారన్నారు. అయితే తమ ప్రభుత్వం రామ్‌దేవ్ బాబాకు ఉచితంగా భూమి ఇవ్వలేదని, దాని టెండర్ కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు. మేము పారదర్శకతను కాపాడుకోవాలి. కాబట్టి భూమికి అత్యధిక ధర ఇచ్చేవారికి మాత్రమే భూమి ఇస్తామని చెప్పామన్నారు. అత్యధిక ధర చెల్లించి మీరు భూమి కొనుగోలు చేయాలనేదే మా కోరిక అని కోరామన్నారు. అయితే బాబా రామ్‌దేవ్ కూడా ఈ సవాలును స్వీకరించారన్నారు. దీనికి మూడుసార్లు టెండర్లు జారీ చేయగా.. మూడుసార్లు కూడా పతంజలి తప్ప ఎవరూ దానిని తీసుకోవడానికి ముందుకు రాలేదని తెలిపారు.

నారింజ బోర్డు ఏర్పాటు ఈ పార్కులో నారింజ పండ్ల కోత నుంచి ప్రాసెసింగ్ వరకు మొత్తం ప్రక్రియ ఒకే చోట జరుగుతుందని ముఖ్యమంత్రి ఫడ్నవీస్ చెప్పారు. దీనివల్ల నారింజ పండ్ల వృధా తగ్గుతుందని, రైతులకు మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయన్నారు. పతంజలి అన్ని రకాల నారింజలను వాటి పరిమాణం లేదా నాణ్యతతో సంబంధం లేకుండా ఉపయోగిస్తునట్లు తెలిపారు. అంతేకాకుండా తొక్క, గింజలను కూడా ఉపయోగించడం ద్వారా వృధా ఉండదని, గరిష్ట ఉత్పత్తిని సాధించవచ్చన్నారు. ఈ పార్కులో ఆధునిక శీతల గిడ్డంగి సౌకర్యాలు కూడా ఉన్నాయన్నారు. ఇక్కడ రైతులు తమ ఉత్పత్తులను సురక్షితంగా ఇక్కడ నిల్వ చేసుకోవచ్చని, వారు కోరుకున్నప్పుడల్లా వాటిని అమ్మవచ్చన్నారు. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి వారిని రక్షించడంలో సహాయపడుతుందని తెలిపారు. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పతంజలి ఇక్కడ నారింజ మొక్కల నర్సరీని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇది ఈ ప్రాంతంలో నారింజ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఆరెంజ్ బోర్డు ఏర్పాటు ప్రకటన నారింజ ఉత్పత్తిదారులకు మరింత సహాయం అందిస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

# రైతులు భూ సేకరణకు సహకరించాలి

## రైతులకు మెరుగైన నష్ట పరిహారం ఇప్పించుటకు సహకరిస్తాం

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క






నమస్తే హైదరాబాద్ : :రైతులకు మెరుగైన నష్ట పరిహారం ఇప్పించుటకు సహకరిస్తామని,రైతులు భూ సేకరణకు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కోరారు.ఆదివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి రామచంద్రాపురం,జంగాలపల్లి,కాసిం దేవిపేట గ్రామాలలో వివిధ నీటి పారుదల కాలువల క్రింద భూమి కోల్పోయే రైతులతో సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రామప్ప,లక్నవరం లింక్ మెయిన్ కెనాల్ వలన జంగలపల్లి,కాశీందేవిపేట రైతుల భూములకు సాగునీరు అందడంతోపాటు లక్నవరం జలాశయం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని,రామచంద్రపురం ద్వారా వెళ్లే 1%=, 2=% డిస్ట్రిబ్యూషన్ కాలువల క్రింద రామచంద్రపురం, మల్లంపల్లి గ్రామాలలో వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని తద్వారా మెరుగైన దిగుబడి వస్తుందని,రైతులు భూ సేకరణకు సహకరించాలని మంత్రి కోరారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్,తహసిల్దార్ విజయ భాస్కర్, ఇరిగేషన్ అధికారులు,రామచంద్రాపురం, జంగాలపల్లి,కాసిం దేవిపేట గ్రామాల రైతులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కాలిఫోర్నియాలోని హిందూ దేవాలయంపై దాడి!

కాలిఫోర్నియాలోని చినో హిల్స్‌లోని హిందూ దేవాలయంలో జరిగిన విధ్వంసక సంఘటనను భారత ప్రభుత్వం ఆదివారం తీవ్రంగా ఖండించింది. ఈ పని చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ సంఘటన దృష్ట్యా ప్రార్థనా స్థలాలకు తగిన భద్రత కల్పించాలని కూడా కోరింది. “కాలిఫోర్నియాలోని చినో హిల్స్‌లోని ఒక హిందూ ఆలయంలో జరిగిన విధ్వంసానికి సంబంధించిన నివేదికలను మేం చూశాము. ఇటువంటి నీచమైన చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాము” అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. “ఈ చర్యలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రార్థనా స్థలాలకు తగిన భద్రత కల్పించాలని స్థానిక చట్ట అమలు అధికారులను మేం కోరుతున్నాము” అని ఆయన అన్నారు.ఈ సంఘటనపై విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి జైస్వాల్ మాట్లాడుతూ.. చినో హిల్స్‌లోని శ్రీ స్వామినారాయణ మందిరాన్ని అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారని బోచసన్వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ సంస్థ (%దీూ్ూూ%) శనివారం తెలిపింది. “ఈసారి కాలిఫోర్నియాలోని చినో హిల్స్‌లో మరో మందిరం గోడలపై హిందూ వ్యతిరేక నినాదాలు రాసి అపవిత్రం చేసే ప్రయత్నం జరిగిన నేపథ్యంలో, హిందూ సమాజం ద్వేషానికి వ్యతిరేకంగా దృఢంగా నిలుస్తుంది. చినో హిల్స్, దక్షిణ కాలిఫోర్నియాలోని సమాజంతో కలిసి, మేం ద్వేషాన్ని వ్యతిరేకిస్తాం” అని %దీూ్ూూ% పబ్లిక్ అఫైర్స్ ఎక్స్ పోస్ట్ చేసింది.



# సినిమా



## ఉమెన్స్‌డేకు శ్రీలీలకు చిరు స్పెషల్ గిఫ్ట్..

తాజాగా అందాల ముద్దుగుమ్మ శ్రీలీల విశ్వంభర సెట్‌లో సందడి చేసింది. మెగా స్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విశ్వంభర'. ఈ మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎప్పుడెప్పుడు ఈ మూవీ రిలీజ్ అవుతుందా అని, చిరు అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇక ప్రస్తుతం విశ్వంభర మూవీ అన్నపూర్ణ సెవెన్ ఏకర్స్‌లో శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ఈ క్రమంలో అదే స్టూడియోలో మరో షూటింగ్‌లో ఉన్న శ్రీలీల నటిస్తున్న మూవీ కూడా చిత్రీకరణ జరుగుతోంది. దీంతో తాను ఎంతగానో అభిమానించే హీరో, టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా అదే సెట్‌లో ఉన్నాడని తెలుసుకున్న ఈ అమ్మడు. వెంటనే విశ్వంభర సెట్‌కు వెళ్లి చిరంజీవిగారిని కలిసింది.దీంతో చిరు శ్రీలీలతో కాసేపు మాట్లాడి, మహిళా దినోత్సవం సందర్భంగా తనను కలిసిన ఈ ముద్దుగుమ్మకు శాలువా కప్పి సత్కరించి దుర్గాదేవి రూపం ముద్రించిన శంఖాన్ని బహుమతిగా బహుకరించారు. మెగాస్టార్ నుంచి వచ్చిన ఈ ప్రత్యేకమైన బహుమతిని అందుకున్న శ్రీలీల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేశారు. తాను చిరుతో ఉన్న ఫొటోలను షేర్ చేస్తూ.. విత్ ఓజీ.. వెండితెరపై మనం ఎంతో ఆదరించే శంకర్ దాదా ఎంబీబీఎస్, మెగాస్టార్ చిరంజీవిని కలవడం చాలా సంతోషంగా ఉంది. ఉమెన్స్ డే సందర్భంగా ఆయన ప్రత్యేక బహుమతినిచ్చారు. రుచికరమైన భోజనం ఏర్పాటుచేయడమే కాకుండా, స్పెషల్ గిఫ్ట్ ఇచ్చినందుకు థాంక్స్ అంటూ తన ఇన్ స్టాలో రాసుకొచ్చింది.ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



## ఆరోగ్యానికి మంచిదని కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగుతున్నారా..?



కొబ్బరి నీళ్లు మంచివే కానీ ఎక్కువగా తాగితే ఏమవుతుందో తెలుసా..? కొబ్బరి నీటిని సాధారణంగా ఆరోగ్యకరమైన డ్రింక్ గా భావిస్తారు. కానీ చాలా ఎక్కువగా తాగితే కొంతమందికి ఆరోగ్య సమస్యలు వస్తాయంటున్నారు వైద్య నిపుణులు. వేసవిలో వేడి తగ్గించడానికి కొబ్బరి నీటికి డిమాండ్ పెరుగుతుంది. కొందరు ఆరోగ్యకరమని భావించి ఎక్కువగా ఒకేసారి రెండు లేదా మూడు గ్లాసులు తాగుతున్నారు. అయితే ఎంత వరకు తాగాలి అనేది తెలుసుకోవడం అవసరం.కొబ్బరి నీటిలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది కండరాల పనితీరుకు సహాయం చేస్తుంది. కానీ ఎక్కువ తాగితే రక్తంలో అధిక పొటాషియం స్థాయిలు (హైపర్‌కలేమియా) ఏర్పడతాయి. దీని వల్ల హృదయ స్పందన తారుమారవడం, కండరాల బలహీనత, వికారం, వాంతులు, కొన్ని సందర్భాల్లో గుండె ఆగిపోవడం జరుగుతుంది. మూత్రపిండాలు శరీరంలో పొటాషియం స్థాయిలను సమతుల్యం చేసే కీలక భూమిక పోషిస్తాయి. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే, శరీరం నుంచి అనవసరమైన పొటాషియాన్ని ఫిల్టర్ చేయలేవు. దీనివల్ల రక్తంలో పొటాషియం స్థాయిలు పెరిగి, రక్తపోటు సమస్యలు లేదా గుండె సంబంధిత ఆరోగ్య సమస్యలు రావచ్చు. ముఖ్యంగా రక్తపోటు లేదా గుండె జబ్బుల కోసం మందులు తీసుకునే వారు పొటాషియం స్థాయిలను నియంత్రించుకునేలా జాగ్రత్తగా ఉండాలి.కొబ్బరి నీటిని సహజ ఎలక్ట్రోలైట్ పానీయంగా భావిస్తారు. కానీ ఎక్కువగా తాగితే సోడియం, మెగ్నీషియం, కాల్షియం సమతుల్యత దెబ్బతింటుంది. దీని వల్ల కండరాల తిమ్మిరి, తల తిరగడం, అలసట, వికారం వస్తాయి.

200 మి.లీ కొబ్బరి నీటిలో 5-6 గ్రాముల చక్కెర ఉంటుంది. ఎక్కువగా తీసుకుంటే ఇన్సులిన్ నిరోధకత పెరిగి టైప్ 2 డయాబెటిస్‌కు దారి తీస్తుంది. కొంతమందికి కొబ్బరి నీరు ఎక్కువగా తాగినప్పుడు కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు రావొచ్చు. ఇది ఇందులో అధికంగా ఉండే మెగ్నీషియం కారణంగా జరుగుతుంది. మెగ్నీషియం సహజంగా జీర్ణ వ్యవస్థను శుభ్రం చేసే లక్షణాలను కలిగి ఉంటుంది. అందుకే కొబ్బరి నీరు కొంతమందికి విరేచనాలాంటి ప్రభావాన్ని కలిగించవచ్చు.కొబ్బరి నీళ్లు పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. మితంగా తాగడం మంచిదే. కానీ మూత్రపిండాలు, మధుమేహం లేదా జీర్ణ సమస్యలు ఉన్నవారు తక్కువ పరిమాణంలో తీసుకోవడం మంచిది.

## బంగారం జోరు తగ్గేదేలే.. భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశం




బంగారు ఆభరణాలను ధరించడానికి ప్రజలు ఇష్టపడతారు. అలాగే భవిష్యత్తు అవసరాల కోసం దాన్ని చాలామంది కొనుగోలు చేస్తారు. సురక్షితమైన పెట్టుబడి మార్గంగా దీన్ని భావిస్తారు. వీరికే కాదు కేంద్ర బ్యాంకులకు కూడా బంగారం ముఖ్యమైన సంపదగా మారింది. ప్రస్తుతం ప్రపంచంలో యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని దేశాల మధ్య యుద్ధాల కారణంగా పరిస్థితులు భయానకంగా మారుతున్నాయి. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు. బంగారం ధరను పరిశీలిస్తే ఈ సంవత్సరం ఇప్పటికే 12 శాతం పెరిగింది.డేవిడ్ ట్రైట్ చెప్పిన వివరాల ప్రకారం.. అధిక పన్నులు, ద్రవ్యోల్బణం కారణంగా వడ్డీ రేట్లు పెరుగుతాయి. దీని వల్ల రుణాలను తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో బంగారం చాలా మంచి పెట్టుబడి మార్గంగా మారుతుంది. ఎలాంటి ఆర్థిక ఇబ్బంది వచ్చినా ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుంది. ఎలాంటి సమయంలోనైనా ఆదుకునే ఆస్తిగా మారుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో బంగారానికి ప్రత్యామ్నాయమైన మరో పెట్టుబడి మార్గం లేదు. పసిడి ధరలు పెరుగుతూనే ఉంటాయి. ట్రైట్ అంచనా ప్రకారం భారత దేశం, చైనా, జపాన్ లలో గోల్డ్ ఈటీఎఫ్ లు పెరగడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. జపాన్ లో పెద్దల నుంచి సంపదను వారసత్వంగా పొందుతున్న యువతకు ఆర్థిక పరంగా మరింత అవగాహన ఉంటుంది. దీని వల్ల భవిష్యత్తులో బంగారంలో పెట్టుబడులు పెరుగుతాయి. చైనాలో బీమా సంస్థలకు కూడా బంగారంలో పెట్టుబడి పెట్టే అవకాశం లభించింది. ప్రస్తుతం అక్కడ కేవలం ఒక శాతం మాత్రమే పెట్టుబడులు ఉన్నాయి. ఒకవేళ అక్కడ పెరిగితే బంగారం ధరలో గణనీయమైన మార్పులు సంభవిస్తాయి. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల వద్ద బంగారం నిల్వలు తక్కువగా ఉన్నాయని ట్రైట్ వివరించారు. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక, భౌగోళిక అనిశ్చిత మధ్య బంగారం నిల్వలను పెంచుకోవడానికి ప్రయత్నిస్తాయి. ఇక మన దేశంలో బంగారాన్ని పెట్టుబడి మార్గం, ఆభరణాలుగా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారు. కాబట్టి బంగారం ధర పెరిగే అవకాశం ఉంటుంది.

## ముచ్చటగా 3వ సారి విజేతగా భారత్..

ఫైనల్లో న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి టీం ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 49 ఓవర్లలో 252 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. గత 9 నెలల్లో రోహిత్ శర్మకు కెప్టెన్‌గా ఇది రెండో ఐసీసీ టైటిల్. గత జూన్ 29న జరిగిన టీ20 ప్రపంచ కప్ గెలిచిన సంగతి తెలిసిందే.అక్షర్ పటేల్ 29 పరుగులు చేసి అవుట్ కాగా, శ్రేయాస్ అయ్యర్ 48 పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఇద్దరినీ సాంట్నర్ అవుట్ చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మ 76 పరుగులు, శుభ్‌మన్ గిల్ 31 పరుగులు చేశారు. వీరిద్దరి మధ్య 105 పరుగుల భాగస్వామ్యం కూడా ఉంది. విరాట్ కోహ్లీ ఒక్క పరుగు మాత్రమే చేయగలిగాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ 2 వికెట్లు పడగొట్టాడు. రచిన్ రవీంద్ర, మైఖేల్ బ్రేస్‌వెల్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..